# Ball Badminton (Women) team Selected for All India Inter University Ball badminton Tournament

తేది:03.01.2020

ద్రావిడ విశ్వవిద్యాలయ బాల్ బ్యాడ్మింటన్ (మహిళ) జట్టు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొననుంది. 10 మంది జట్టు సభ్యులతో కూడిన వర్సిటీ మహిళల జట్టు ఆంధ్రా విశ్వటవిద్యాలయం, విశాఖపట్టణం వారి ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహించే పోటీల్లో పాల్గొంటుంది. ఈ సందర్భంగా వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్యజి.లోకనాథరెడ్డి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. వర్సిటీ తరపున అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ, వర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ అడ్వైజర్ అండ్ సెక్రటరీ ఆచార్య ఎస్.కరీముల్లా, స్పోర్ట్స్ ఇన్స్ట్రక్టర్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

